
ప్రజాశక్తి

గురువారం 10 జులై 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





# సార్వత్రిక సమ్మె విజయవంతం



నెల్లూరులో కార్మికుల ప్రదర్శన దృశ్యం

-జిల్లా వ్యాపితంగా కదం తొక్కిన కార్మికులు


- మహాప్రదర్శనలు, ర్యాలీలు, మానవహారాలు

**ప్రజాశక్తి-నెల్లూరు :** దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మికులు కదం తొక్కారు. సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్ టియు, ఏఐఐఎఫ్‌టియు (న్యూ), వైఎస్‌ఆర్‌టియు, ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, జిల్లా లారీ సప్లయిర్స్ అసోసియేషన్, భవన నిర్మాణ కార్మిక సంఘం (బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్), ఆటో కార్మిక సంఘం, ఆశా వర్కర్స్ యూనియన్, ఎల్‌ఐసి యూనియన్, రైతు కూలీ సంఘం, ఇలా పలు రంగాలకు చెందిన పలు కార్మిక సంఘాల కార్మికులు భారీగా పాల్గొని సార్వత్రిక సమ్మెను విజయవంతం చేశారు. ఈ సమ్మెలో భాగంగా కార్మికులు నెల్లూరు నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ఏబిఎం కాంపౌండ్ నుంచి ప్రారంభమై సుందరయ్య విగ్రహం, ఏసి బొమ్మ సెంటర్, ట్రంక్‌రోడ్డు, గాంధీబొమ్మ, విఆర్‌సి సెంటర్‌ల మీదుగా మద్రాసు బస్టాండ్ వరకు కొనసాగింది. మహాప్రదర్శన అనంతరం మద్రాసు బస్టాండ్ ప్రాంతంలో సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు అధ్యక్ష వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ పది కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా పాలకులు మార్పు చేయడం దారుణమన్నారు. ఈ మార్పు వల్ల కార్మికులు అనేక ఇబ్బందులకు గురైయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలన్న ప్రధానమైన డిమాండ్‌తో దేశ వ్యాప్తంగా కార్మికులు కోట్లాది మంది వీదుల్లోకి వచ్చి పోరాటం చేస్తున్నారన్నారు. కార్మికులందరికి కనీస వేతనంగా రూ.26 వేలు అందజేయాలని, కాంట్రాక్టు ,అవుట్‌సోర్సింగ్ విధానం రద్దు చేసి ఆ విధానంలో పనిచేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.శంకర్ కిషోర్ మాట్లాడుతూ స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను

▶ 2లో

## సుపరిపాలనలో తొలి అడుగు

**గుడ్లూరు రూరల్ :** గుడ్లూరు మండలంలోని నాయుడుపాలెం గ్రామపంచాయతీలో కూటమి ప్రభుత్వ సుపరిపాలనలలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, ఉమ్మినేని సుబ్బారావు, చిత్తూరి మల్లికార్జున, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మేకల మాల్యాద్రి ఉన్నారు.



కందుకూరులో..

**ప్రజాశక్తి-కందుకూరు :**అర్హులందరికీ సంక్షేమ ఫలాలు ఇస్తున్నామని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు పట్టణంలోని టెక్కలి పాలెం వెంకటనారాయణ బజార్ ప్రాంతాల్లో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారుపట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, రవిచంద్ర, కల్లూరి శైలజ, మహర్షి శీను, వార్డు అధ్యక్షుడు నజీర్ భాష వార్డు నాయకులు షేక్ నజీర్, మూస ఉన్నారు.

## పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు

**ప్రజాశక్తి -గుడ్లూరు :** బడ్డీ కొట్లలో పొగాకు ఉత్పత్తులు అమ్మేవారిపై చర్యలు ఉంటాయని ఎస్ఐ వెంకట్రావు పేర్కొన్నారు. బుధవారం ఆయన గుడ్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న బంకులలో తనిఖీలు చేపట్టారు. పాఠశాలల సమీపంలో పొగాకు ఉత్పత్తులు అమ్మకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ

**కందుకూరు :** ఎన్నికల సంఘం ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ (ఎలక్టోరల్ మేనేజ్మెంట్) శిక్షణ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు. అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం మొదటి బ్యాచ్ వలేటివారిపాలెం మండలానికి సంబంధించిన 46 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమం బుధవారం జరిగింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సబ్ కలెక్టర్ శ్రీపూజ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఎన్టిఆర్ నగర్‌లో చోరీ

**నెల్లూరు :** బాలాజీనగర్ పిఎస్ పరిధిలోని ఎన్టిఆర్ నగర్, వెంగమాంబ లే అవుట్ ప్రాంతంలో ఓ ఇంటితాళాలు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బుధవారం ఉదయం ఈ మేరకు బాలాజీనగర్ పోలీసు స్టేషన్‌లో చోరీకి గురైన ఇంటికి సంబంధించి వారు ఫిర్యాదు చేశారని పోలీసు స్టేషన్ అధికారులు తెలిపారు. వెంగమాంబ లే అవుట్‌లో ఉన్న ఇంటికి తాళాలు వేసి పి. శ్రీ రాములు, ఆయన సతీమణి కుమార్తె వద్దకు వెళ్లారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలకు ప్రవేశించి బీరువాలో దాచి ఉన్న నగదు రూ.30 వేలు నగదుఅపహరించినట్లు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉండవల్లి శ్రీదేవికి సన్మానం

**కందుకూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి బుధవారం నెల్లూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని విజిట్ చేయడానికి వెళ్తుండగా మార్గమధ్యంలో సింగరాయకొండ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించిన నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , కందుకూరు నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర , రేణమాల పోతురాజు , దావులూరి బెనర్జీ , పొనుగోటి రవి , రావినూతల సుమన్ , రేణమాల సునీల్ , కొమ్ము నటరాజ్ కుమార్ ఉన్నారు.

## నేడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాక

**ప్రజాశక్తి-కందుకూరు :** కరేడు ఉద్యమ మద్దతు తెలుపుకునేందుకు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ 10న ఉలవపాడు మండలం కరేడు రానున్నట్లు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తెలిపారు. బుధవారం కరేడు పంచాయతీలోని అన్ని గ్రామాలలో ఆయన పర్యటించి కరేడు గ్రామ రైతుల సమస్య పరిష్కారానికి సిపిఐ రామకష్ణ నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి హాజరు కావాలని ప్రజలకు వివరించారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

పర్మినెంట్‌చేయాలని డిమాండ్ చేశారు.ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు సిఎస్ సాగర్, ఏ.ఐ.ఐ.ఎఫ్.టి.యు న్యూ నాయకులు యానాదయ్యలు, వైయస్సార్.టి.యు నాయకులు జయ కుమార్ రెడ్డి మాట్లాడారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీవి ప్రసాద్, రూరల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొండా ప్రసాద్, కే.పెంచల నరసయ్య, నగర నాయకులు కత్తి శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు, పి సూర్య నారాయణ, మూలం ప్రసాద్,దుగ్గిరాల అన్నపూర్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు షాన్వాజ్, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు బసవరాజు ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు మల్లికార్జున రెడ్డి సునీత తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన కార్మికులు



కందుకూరులో..



లింగసముద్రంలో..




వలేటివారిపాలెంలో..



గుడ్లూరులో..

**ప్రభుత్వ వైద్యకళాశాలలో..**దేశ వ్యాప్త కార్మిక సమ్మె నకు సంఘీభావంగా ఏసి ఎస్ఆర్ ప్రభుత్వ వైద్యకళాశాల, వైద్యశాలలో ఆవరణంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు నరమాల సతీష్ కుమార్ మాట్లాడారు. అధ్యక్షులు కమ్మటి శ్రీనివాసులు,కార్యదర్శి సందాని బాష,కార్యవర్గ సభ్యులు రాజీవ్ రెడ్డి, విజయ, పెంచలయ్య, మనోజ్‌కుమార్, సామెల్, రామాంజులు, మోహన్‌రాజు, యానాడిశెట్టి, యస్వంత్,వెంకటేశ్వర్ రెడ్డి,రవి,జీవన్, రమేష్,పెంచలరెడ్డి ఉన్నారు.

**పొదలకూరులో..** దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కార్యక్రమంలో భాగంగా పొదలకూరు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె విజయవంతం అయింది. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అంగన్వాడీలు ఆశలు హమాలీలు ఆటో కార్మికులతో గేట్ సెంటర్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి గోపాల్ మాట్లాడుతూ మనదేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల నిమిత్తం మోడీ ప్రభుత్వం కార్మిక విధానాలకు పాల్ప డుతుందని విమర్శించారు.ఇంకా మండల కార్యదర్శి మనోహర్ మాట్లాడారు. అంగన్వాడి నాయకులు స్వర్ణలత పుష్పవేని ప్రమీల ఆశలు లక్ష్మి లత హమాలీ వర్కర్స్ మనీ వెంకటేశ్వర్లు అంకయ్య ఆటో కార్మికులు మహేంద్ర గౌరీ అనిల్ కిరణ్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కందుకూరు :**దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కందుకూరు పట్టణంలో ఎఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె ర్యాలీ జరిగింది. పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేపట్టారు. ముందుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య ,సిపియం కార్యదర్శి ఎస్ఎ గౌస్ మాట్లాడారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి వై ఆనందమోహన్, ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రమణమ్మ, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎ గౌస్, సిఐటియు పట్టణ అధ్యక్షులు డిరామ్మూర్తి, ఏఐటీయూసీ నాయకులు నత్తా రామారావు, బొల్లోజుల బాల బ్రహ్మచారి చేవూరి దుర్గాప్రసాద్, కత్తి విజయ్, పులి నాగేశ్వరరావు, రిటైర్డ్ వార్డెన్ సామాజికవేత్త బి వెంకటేశ్వర్లు, మెండా మహీంద్ర, జె రవి, కంకణాల బ్రహ్మయ్య, రమేష్, సిఐటియు నాయకులు టి వెంకట్రావు, డియం. రాయుడు, ఐద్వా జిల్లా నాయకులు ఎస్కే మున్వర్ సుల్తానా, ఐద్వా కందుకూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మల్లికా ఎం పద్మ ఎస్.కె షాహిదా, కందుకూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మద్దులూరి నరసింహ, ధన్యాసి మహేష్ బాబు, కందుకూరు అంగన్వాడి అర్బన్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు కే రాజేశ్వరి, ఎస్.కె. రహమతున్నీసా, కందుకూరు మున్సిపల్ యూనియన్ సిఐటియు నాయకులు దార్ల శేషమ్మ, వడ్డేముక్కల రమణమ్మ, ఎద్దు కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

**గుడ్లూరు :** సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె సంపూర్ణంగా జరిగింది. మండలంలోని 60 అంగన్వాడీ కేంద్రాలు మూసివేసి సంపూర్ణ సమ్మె నిర్వహించారు ఆశాలు వీఆర్ఏలు యునైటెడ్ విద్యుత్తు యూనియన్ భవన నిర్మాణ కార్మికులు ఐద్వా సమ్మెలో పాల్గొన్నారు రెవెన్యూ కార్యాలయం దగ్గరకు చేరుకున్న కార్మికులు ధర్నా నిర్వహించారు. కార్మికుల సమస్యలపై అధికారులకు వినతి పత్రం అందజేశారు అనంతరం రెవెన్యూ కార్యాలయం దగ్గర నుంచి బస్టాండు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు సిఐటియు నాయకులు జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కే పద్మజ కె వెంకయ్య గుడ్లూరు మండల మూడు సెక్టార్ల లీడర్లు బర్రె తిరుపతమ్మ పార్టీ కష్ణకుమారి గుడ్లూరు సెక్టార్ లీడర్ ఎన్ నిర్మల మాంచాలి దేవి గుడ్లూర్ 2 అమర గీత సుమతి ఝాన్సీ భారతి తిట్టు సెక్టార్ లీడర్స్ పద్మశ్రీ రమాదేవి ఈశ్వరమ్మ గుడ్లూరు వన్ కే రమాదేవి సుధారాణి డి శివ లీల హెల్పర్లు ప్రభావతి సుశీల అశోక రాణి రేష్మ వసంత దయమ్మ మరియమ్మ మమత 5వ అధ్యక్ష కార్యదర్శులు ఎం లావణ్య లక్ష్మి పోట్లూరు అనూష మల్లేశ్వరి రైతు సంఘం అధ్యక్షులు రామకష్ణయ్య డివోఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు జి మల్లికార్జున యునైటెడ్ విద్యుత్తు యూనియన్ నాయకులు గండే రవికుమార్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొట్టే పుల్లయ్య చేపూరి సైమన్ ఎస్కే షరీఫ్ ఏ జార్జి సుదర్శన్ నారాయణ వీఆర్ఏ నాయకులు రామయ్య పాల్గొన్నారు.

**లింగసముద్రం** సమ్మెలో భాగంగా లింగసముద్రం లో 44 అంగన్వాడీ కేంద్రాలు పూర్తిగా మూసివేసి బంద్ నిర్వహించారు. ర్యాలీ అనంతరం తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ సాహితి కి 10 రకాల డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడారు. లింగసముద్రం సెక్టార్ లీడర్లు,బి మార్తమ్మ ఎస్.కె పరిమా, కే సుగుణ, వై ప్రమీల, పి శ్రీదేవి, ఎస్ ఎల్ నారాయణమ్మ, శ్రావణి, సరోజినీ, పెద్ద పవని సెక్టర్ లీడర్లు పి శైలజ, ఎస్ రమణ, ఏ మౌనిక, పి రేవతి, ఏ జ్యోతి, విద్యావతి, ఎస్.కె ఖాదర్ అమ్మ, హెల్పర్లు, మమతా రాణి, కీర్తి మధులత, కుమారి, సరిత సుబ్బులు ఉన్నారు.

**వలేటివారిపాలెం:** మండల కేంద్రంలో సమ్మె జరిగింది. తహసిల్దార్ ఆఫీస్ వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి జాన్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మండల అంగన్వాడీ యూనియన్ నాయకురాలు ఏం జయలక్ష్మి అధ్యక్షత వహించింది. సిఐటియు మండల నాయ ుకురాలు పి. భారతి, అంగన్వాడి యూనియన్ మండల నాయకురాలు కే రాధ, ఎస్ అరుణ, కే చెంచులక్ష్మి, ఎస్ సంపూర్ణ, వరలక్ష్మి ఆశా వర్కర్ల యూనియన్ మండల నాయకులు ఎస్.కె నూర్జహాన్, జి ఆదిలక్ష్మి, ఎన్ కోటేశ్వరి, ఎల్ లక్ష్మీరాజ్యం, పద్మ, జి చంద్రకుమారి, మధ్యాహ్న భోజన కార్మికురాలు సుశీల, వీఆర్ఏల సంఘం మండల నాయకులు బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు సతీష్, ఆదెమ్మ పాల్గొన్నారు.

# స్వర్ణాల చెరువులో కిక్కిరిసిన యాత్రికులు

**నేటితో రొట్టెల పండుగ ముగింపు -గతం కంటే భారీగా తగ్గిన ప్రాధాన్యత**

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

**స్వర్ణాల చెరువు భక్త జనం సందోహంతో సందడి చేసింది.. నాలుగు రోజులు దేశ, విదేశాల నుంచి వచ్చిన వేలాది మంది యాత్రికులు తమ మొక్కులు తీర్చుకున్నారు. తమకు కావాల్సిన రొట్టెను పట్టుకున్నారు. నేటితో రొట్టెల పండుగ ముగియనుంది. ఐదు రోజులపాటు జరిగిన ఆ వేడుకలో గతం కంటే యాత్రికులు సంఖ్య గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. . ప్రభుత్వం కూడా ఈ వేడుకలను పెద్దగా సీరియస్‌గా తీసుకున్నట్లు కనిపించలేదు. గతంలో నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరులు ఎక్కువ బాధ్యతలు తీసుకున్నారు. అనేక పనులకు సంబంధించి మంత్రి నారాయణ ప్రమేయం ఉండడంతో ఎవరికి వారే అన్నట్లు నడుచుకున్నారు. గతంలో వివిపిల తాకిడి ఎక్కువగా కనిపించేది. ఈ ఏడాది నారా లోకేష్ ఒక్కరు తప్ప ఎవరూ రాలేదు. యాత్రికులు సంఖ్య గణనీయంగా తగ్గింది. నేటితో రొట్టెల పండుగ ముగియనుంది.**

స్వర్ణాల చెరువుల్లో యాత్రికులు నాలుగో రోజు సందడి చేశారు. నేటితో రొట్టెల పండుగ ముగియనుండడంతో నగరంలోని భక్తులతోపాటు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులతో స్వర్ణాల చెరువులో సందోహం కనిపించింది. రాష్ట్ర మాదిగ సంక్షేమ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి బుధవారం దర్గాను సందర్శించారు. తొలుత దర్గాకు వెళ్లి



స్వర్ణాల చెరువులో ఆరోగ్య రొట్టె తీసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన యాత్రికులతో బారా షాహీద్ దర్గా కిక్కిరిసిపోయింది. చదువు, ఉద్యోగం, ఆరోగ్యం, గృహం, విదేశీయానం, ఇలా అనేక రకాల రొట్టెలను వదిలారు. దుబాయ్, అఫ్ఘనిస్తాన్‌తోపాటు కర్ణాటక, తమిళనాడు, ఎపి, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున యాత్రికులు తరలివచ్చారు. తమ కోర్కెలు తీరుతాయనే నమ్మకంతో పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

# ప్రసన్నపై కేసు నమోదు

**-దాడి కేసులో పోలీసులు తర్జనభర్జన**

**-వైసిపి నేతలు మరో ఫిర్యాదు**

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :**కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కోవూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బుధవారం కోవూరులో ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి పేరుతో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు క్రైం నెంబర్ 210-2025 అండర్ సెక్షన్ 74,78,79,296 కింద నమోదు చేసినట్లు సమాచారం. నెల్లూరు నగరంలోని సుజాతమ్మ కాలనీలో ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడిలో పోలీసులు ఇప్పటి వరకు కేసు నమోదు చేయలేదు. డిఎస్‌సి సింధుప్రియ స్వయంగా సంఘటనా స్థలాన్ని



ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిని పరిశీలిస్తున్న కుటుంబ సభ్యులు

పరిశీలించారు. రాష్ట్రంలోనే ఎంతో కీలకమైన రాజకీయ సంఘటన కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి ప్రోత్సాహంతో కోడూరు కమలాకర్‌రెడ్డి, రూప్‌కు మార్‌యాదవ్, కళ్యాణ్‌రెడ్డి తదితరలు దాడి చేశారని, రెండు రోజుల క్రితం ప్రసన్నకుమార్‌రెడ్డి, అనిల్ తదితరులు ఎస్‌పి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఇప్పటి వరకు ఈ కేసు ఫైల్ కాలేదు. ఎంపి, ఎంఎల్ఎలతోపాటు , ముఖ్యనాయకులు పేర్లు ఉండడంతో పోలీసులు తర్జన భర్జన పడుతున్నట్లు తెలిసింది. ఉన్నతాధికారులు ఆదేశాలతోనే కేసు నమోదు చేసే అవకాశం ఉంది.బుధవారం మరో ఫిర్యాదు నగరంలోని 4వ పోలీసు స్టేషన్‌లో ఇచ్చారు. కోవూరుకు జెడ్‌పిటిసి శ్రీలత పేరుతో ఫిర్యాదు చేశారు. ఇందులో ఎంపి, ఎంఎల్ఎ ప్రోత్సాహంతో వారి అనుచరులు కోడూరు కమలాకర్‌రెడ్డి, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఇంత మల్లారెడ్డి, పల్లి సుధాకర్‌రెడ్డి, పెనుబల్లి కృష్ణచైతన్య, గుడిహరి కుమార్‌రెడ్డి, సాయి తేజరెడ్డి, గురు మహేష్ తోపాటు వందలాది మంది వచ్చినట్లు మరో ఫిర్యాదు చేశారు. వీడియో ఫుటేజ్ ఆధారంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పోలీసులు ఎవరిపై కేసు నమోదు చేస్తారో చూడాలి.

# పలుచోట్ల సార్వత్రిక సమ్మె విజయవంతం



నెల్లూరు రూరల్‌లో



కొడవలూరులో



మర్రిపాడులో




ముత్తుకూరులో




సంగంలో



టిపి గూడూరులో

**ప్రజాశక్తి-నెల్లూరు రూరల్**

కాంట్రాక్ట్ కార్మికులకు స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నెల్లూరు రూరల్ మండలంలోని జొన్నవాడ రోడ్డు సెంటర్లో సిపిఎం సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, పూడిపర్తి జనార్దన్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 13 సంవత్సరాల పాలనలో అన్ని తరగతుల ప్రజలపై హారాలు మోపుతున్నారని, కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ రిజర్వేషన్లను నిర్వీర్యం చేస్తున్నారని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయకుండా స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయడం లేదని అన్నారు. స్మార్ట్ మీటర్లను పెట్టడాన్ని ఆపాలని, తదితర వాటిపై డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం వి రమణ, అట్లా అనిల్, ఎడవల్లి రమణయ్య, ముత్యాల నాగయ్య, ఫాదర్తి మస్తానయ్య, గుంటి నాగరాజు, శ్రీపతి దయాకర్, ఎస్.కె అబ్దుల్లా గడ్డం వెంకటేశ్వర్లు,అచ్చి అనంతయ్య, బద్దిపూడి వెంకటసుబ్బయ్య, మరిమేసి కామాక్షయ్య, పాదర్తి నారాయణ, ముత్యాల ఆదయ్య, జి శివకుమార్, రాపూర్ రమేష్, మందాడి వెంకటరమణయ్య పాల్గొన్నారు.

**ప్రజాశక్తి- కొడవలూరు**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం చేపట్టిన సమ్మె సక్సెస్ సిఐటియు ఆధ్వర్యంలో విజయవంతమైంది. మండలంలోని నార్త్ రాజుపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నార్త్ రాజపాలెం సెంటర్లో సిఐటియు, అనుబంధ సంఘాలు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న కార్మిక విధానాలు మానుకోవాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు గోనె దయాకర్ మాట్లాడుతూ కార్మికులు కర్షకులు సమాజానికి వెన్నుముక లాంటి వారిని చెప్పారు. వారి శ్రమను ఈ ప్రభుత్వాలు దోచుకుంటున్నాయని అన్నారు.కాంటాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడి, ఆశ వర్కర్‌లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తలారి నరసింహులు, సిపిఎం నాయకులు దేవదానం, మా బాషా, ఆటో కార్మికుల అధ్యక్షుడు ఆకురాతి వెంకయ్య, అంగన్వాడీ కార్యకర్తలు, ఆటో కార్మికులు, మిడ్ డే మీల్స్ వర్కర్లు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ముత్తుకూరు**

స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి బజార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ రిజర్వేషన్లను నిర్వీర్యం చేస్తున్నారని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయకుండా స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయడం లేదన్నారు. స్మార్ట్ మీటర్లను పెట్టడాన్ని ఆపాలని, తదితర వాటిపై డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కృష్ణపట్నం పారిశ్రామిక క్లస్టర్ అధ్యక్షులు గడ్డం అంకయ్య, అంగన్‌వాడీలు గీతాదేవి, సుగుణమ్మ, సుజన, జంపాని విజయ్‌కుమార్, లక్ష్మయ్య, వెంకటసుబ్బయ్య, మురళీ, ఆనంద్‌రాజా, మస్తాన్, పట్టపు జయరామయ్య,, మోహన్‌రావు, ఏడుకొండలు, పద్మ, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-సంగం**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అంగన్వాడి టీచర్స్, విఆర్‌ఎలు సంగం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ సోమ్లా నాయక్ కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ నాయకురాలు విజయ భారతి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం అమలు చేయాలని కోరారు. పనికి తగ్గ ఫలితం అందించాలని డిమాండ్ చేశారు. వి ఆర్‌ఎలు మాట్లాడుతూ వి ఆర్ ఏ లకు టైం స్కేల్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

**ప్రజాశక్తి–తోటపల్లిగూడూరు**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కావడం పట్ల సిఐటియు మండల కార్యదర్శి మరుబోయిన రాజా హ ర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవా రం మండలంలో సిఐటియు మండ ల కార్యదర్శి మారుబోయిన రాజా ఆధ్వర్యంలో మహా లక్ష్మిపురం శరత్, వెంకన్నపాలెం మాస్ హేచరీల వద్ద సమ్మె చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రా జా మాట్లాడుతూ సిఐటియు పిలుపు మేరకు జరిగిన స మ్మెకు పరిశ్రమల యాజమాన్యాలు స్వచ్ఛందంగా సహ కరించడం హర్షదాయకం అన్నారు. ఈ సందర్భంగా మ హాలక్ష్మిపురంలో ఆటో కార్మికులు ప్రజలతో కలిసి మాన వహారంగా నినాదాలతో సమ్మె జయప్రదం చేయడం జ రిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, మండల కమి టీ సభ్యులు మోచర్ల రాధయ్య, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నాశిన పరశురామయ్య, ఆరణి, గోపి, ట్రెజరర్ శివ, వెంకన్నపాలెం ఎక్షలరీ శాఖ కార్యదర్శి చింతారామ సుబ్బయ్య, చింతా శ్రవంత్ కుమార్, జెడ్డా లెనిన్, మహిళా సంఘం నాయకులు కం దిపాటి రమణమ్మ, అజ్మా, భారీ సంఖ్యలో వివిధ రంగా ల కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి మర్రిపాడు**

దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య భవనం నుంచి జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య పాల్గొని మాట్లాడుతూ 2004లో జిల్లాలో ప్రభుత్వ రంగ పరిశ్రమలు పెడుతామని 50వేల ఎకరాలు సేకరించారని కానీ ఇప్పటి వరకు ఆభూ ముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయలేద న్నారు.5ఏళ్ళ లోపు ఎటువంటి పరిశ్రమలు పెట్టని యెడల ఆభూములను తిరిగి రైతులకు ఇవ్వాలనే చట్టం ఉంది.ఇటీవల కందుకూరు నియోజక వర్గం కరేడులో పరిశ్రమలు పెడుతామంటూ రైతులనుండి 8వేల ఎకరాలు తీసుకునేందుకు ప్రయత్నిస్తుందనిదీనితో రైతులు వ్యతిరేఖించి రోడ్డెక్కారన్నారు. గత ఎన్నికల్లో ఇండోర్ సోలార్ కంపెనీ వాళ్ళు టీడీపీ రూ 40కోట్లు బాండు ఇచ్చారు.కాబట్టి పొలాలు ఇచ్చేందుకు సిద్దపడ్డారన్నారు.వ్యవసాయ రంగానికి చెందిన అనేక చట్టాలను రద్దు చేసి మోటార్లకు మీటర్లు పెట్టేందుకు చూస్తుంది.ట్రూ ఆప్ చార్జీల క్రింద కరెంటు బిల్లులు చెల్లించాలనిప్రభుత్వం ఒత్తిడి చేస్తుందని పేర్కొన్నారు. రూపాయి విలువ పడిపోవడంతోరూ 26వేలు వేతనం లేనిదే కుటుంబ పోషణ జరుగదన్నారు.. ఉద్యోగులందరికీ కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులు పండించినపంటలకు గిట్టుబాటు ధరలు లేనందున స్వామినాధన్ కమిటీ సిపారస్సులనుఅమలు చేయాలన్నారు. సీఐటీయూ నాయకులు బత్తల రత్నయ్య మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ రహంతుల్లా , మహ్మద్ గౌస్, తిరుపతి ,హజరత్తయ్య, కొక్కంటి పోలయ్య, లక్ష్మి, సుజాత,శాంత కుమారి,పద్మ, ఆది లక్ష్మి,ఆశ వర్కర్లు కామాక్షమ్మ,భారతి, మీడ్డే మీల్స్,నాయకులు, రాములమ్మ దస్తగిరి, రమణమ్మ , గ్రామ సేవకులు ఓబులేసు సుబ్బారావు నానాజీ పాల్గొన్నారు.



## నిరుద్యోగ భృతి కల్పించాలని వినతి

**ప్రజాశక్తి-నెల్లూరు నగరం**

నిరుద్యోగులకు భృతి కల్పించాలని కోరుతూ, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ఏఐవైఎఫ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్. మున్నా వినతి పత్రం అందజేసినట్లు బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు పర్యటనలో భాగంగా వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. పాదయాత్రలో భాగంగా నిరుద్యోగులకు ఎన్నో హామీలు లోకేష్ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రధానంగా నిరుద్యోగ భతి, జాబ్ క్యాలెండర్ విడుదల, విద్యారంగ సమస్యల పరిష్కారం వంటి అంశాలు గతంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తారని, ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన అనంతరం హామీలు అమలు చేయడంలో జాప్యం జరుగుతోందని తెలిపారు. నిరుద్యోగ భతి హామీ యువతకు ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. నిరుద్యోగ భతి పథకాన్ని తక్షణమే అమలు చేసి, హామీలన్నిటిని అమలు చేయాలని కోరారు.



## ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

**ప్రజాశక్తి-వరికుంటపాడు**

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవెల్లి శ్రీదేవి నెల్లూరుకి విచ్చేసిన సందర్భంగా కావలిలో వరికుంటపాడు టిడిపి నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి లాభాను, టిడిపి నాయకులు నూనె ప్రసాద్, నందిపాటి ఆరోన్, చేవూరు సుకుమార్, కొనిగిపోగు వెంగయ్య, బక్క అంతోని, తదితరులు ఉన్నారు.




## సచివాలయ సిబ్బందికి శిక్షణ

**ప్రజాశక్తి-సంగం**

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ షాలేట్ పంచాయతీ పురోగతి సూచికలపై మండల స్థాయి అధికారులకు, సచివాలయం సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.పంచాయతీలో జరుగుతున్న వివిధ శాఖలకు సంబంధించిన పురోగతిపై సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.అనంతరం తహశీల్దార్ సోమ్లా నాయక్ బి ఎల్ఒలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన ఓటర్ నమోదు ప్రక్రియ,తొలగింపు, తప్పు ఒప్పు ల సవరణ గురించి వారికి అవగాహన కల్పించారు.

## రైతుకు గాయాలు

**ప్రజాశక్తి-సంగం**

మండలంలోని అనసూయ నగర్ గ్రామ సమీపంలోని పొలాల్లో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి భాను చంద్ర అనే రైతు కి తీవ్రగాయాలయ్యాయి.వేరుశెనగ పొలాల్లో 11 కెవి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెట్లు కొడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 వాహనంలో నెల్లూరు వైద్యశాలకు తరలించారు.

# స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

**ప్రజాశక్తి-నెల్లూరు:** రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడాన్ని 29వ డివిజన్ సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తూ బుధవారం వి మాల కొండారెడ్డి నగర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయాల్సిన ప్రభుత్వాలే ఈ విధంగా వారిని ఇబ్బంది పెట్టడం సరైంది కాదన్నారు స్మార్ట్ మీటర్ల వల్ల కరెంటు బిల్లులు ఎక్కువగా వస్తాయన్నారు. దీనివల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతారన్నారు. గతంలో



మాట్లాడుతున్న మాదాల వెంకటేశ్వర్లు

వైయస్సార్సీపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను తీసుకురావడానికి ప్రయత్నిస్తే ఆరోజు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ వాటిని ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేసిందన్నారు. అంతేకాకుండా స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలగొట్టండని నారా లోకేష్ ఆరోజు పిలుపునిచ్చారన్నారు. ఏరియాలో ఎక్కడైనా స్మార్ట్ మీటర్లను బిగించడానికి వస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు రఫీ అహ్మద్, విమాలకొండా రెడ్డి నగర్ శాఖ కార్యదర్శి దేవదాటి రాజా, సిపిఎం నాయకులు షేక్ గౌస్ పీర్, పోలయ్య, మహిళా శాఖ కార్యదర్శి షేక్ జాకిర పాల్గొన్నారు.



## నోట్ పుస్తకాలు పంపిణీ

**ప్రజాశక్తి మర్రిపాడు**

మండలంలోని సింగనపల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పసుపులేటి సంటెమ్మ సేవాసంస్థ ద్వారా జి.శ్రీనివాసులు సహకారంతో బుధవారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టి.ఎన్‌పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి దాతలు సహకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సింగనపల్లి మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బయ్య, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రాజేశ్వరి, ఏపిలగుంట మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, ఉపాధ్యాయులు వీరభద్ర కుమారి, సబీహ, గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గర్భిణులకు ఆరోగ్యంపై అవగాహన

**ప్రజాశక్తి - కావలి**

ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ పథకంలో భాగంగా డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ సర్వాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం గర్భిణులకు, బాలింతలకు వైద్య శిబిరం నిర్వహించారు. పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ ప్రతిమ, డాక్టర్ దేదీప్యరెడ్డి మాట్లాడుతూ తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షణే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం ముఖ్య ఉద్దేశమని, కనుక ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, గర్భిణులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత లేకుండా చూచుకోవాలని, గర్భిణులు ఆరోగ్యవంతమైన బిడ్డకి జన్మనివ్వాలని తెలిపారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ వారు కాల్సియం, ఐరన్ పోలిక్ సిరప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ముడిగండ్ల మాలకొండారెడ్డి, ఎంపిహెచ్‌ఇఒ ప్రసాద్ రెడ్డి, పిహెచ్‌ఎన్ శోభారాణి, ఎఎన్‌ఎంలు శ్రీవిద్య, రుపతమ్మ, ఆశా కార్యకర్త శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## గోడకూలి వ్యక్తి మృతి

**ప్రజాశక్తి-కావలి**

స్థానిక 8వ వార్డు చింతంవారి వీధిలో బుధవారం ఉదయం సిమెంట్ రోడ్డు పనులు చేస్తుండగా, ప్రమాదం జరిగింది. డ్రెయినేజీ పనుల కోసం మట్టి తవ్వుతుండగా గోడ కూలి, అక్కడే పని చేస్తున్న బోగోలు మండలం సాంబశివపురం గ్రామంకు చెందిన తాత వెంకయ్య (55) గోడ కూలి పడటంతో అక్కడికక్కడే కుప్పకూలాడు. సంఘటన స్థలానికి చేరుకున్న ఒకటో పట్టణ పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్గాన్ని పర్యాటక ప్రాంతంగా గుర్తించాలి

**ప్రజాశక్తి - ఉదయగిరి**

జిల్లాలో ఉన్న ఏకైక ప్రాచీన చారిత్రక ప్రదేశమైన ఉదయగిరి దుర్గంను పర్యాటక ప్రాంతంగా ప్రకటించాలని ఉదయగిరి డెవలప్మెంట్ ఫోరం ప్రతినిధులు వి.రామచంద్ర మూర్తి, ఎండీ ఖాజా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ఉదయగిరి దుర్గంపై పర్యాటకులకై విడిది భవనం మంజూరు చేయగా, మంత్రిగా మాదాల జానకిరాం ఉదయగిరి నుండి దుర్గంపల్లి వల్లభరాయుని గుడి వరకు తారు రోడ్డు వేయించారని తదనంతరం వచ్చిన నేతలెవరూ ఉదయగిరి పర్యాటక కేంద్రం గురించి పట్టించుకోలేదన్నారు. ఫలితంగా పర్యాటకుల విడిదిభవనం అసంపూర్తిగా నిర్మించి ఆపేయడంతో శిథిలమైందన్నారు. ఉదయగిరి - దుర్గంపల్లి రోడ్డు నుండి దుర్గంపాదం మెట్లవరకు మాదాల జానకిరాం మట్టిరోడ్డు నిర్మించగా నేడు శిథిలమైందన్నారు. ఆ రోడ్డుపై మూడు దశాబ్దాలుగా తట్టమట్టి వేసిన దాఖలా లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉదయగిరి చారిత్రక ప్రాధాన్యత గుర్తించి రూ.600కోట్ల వ్యయంతో నిర్మించిన నావికాదళం యుద్ధనౌకకు 'ఉదయగిరి'గా నామకరణం చేసిందన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఉదయగిరి దుర్గం అభివృద్ధి చేయాలన్నారు. దూరప్రాంతాలనుంచి ఉదయగిరి దుర్గం చూసేందుకు వచ్చిన పర్యాటకులకు రోడ్డు మార్గం సరిలేక కనీస సౌకర్యాలు లేక పలుఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉదయగిరి ప్రాంతం నుంచి ఎదిగి, రాష్ట్ర జాతీయస్థాయి వరకు రాణించిన నేతలు ఎందరున్నా ఉదయగిరి అభివృద్ధి మరిచారని వారు గుర్తు చేశారు. ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఉదయగిరిని పర్యాటక కేంద్రం చేస్తానని తొలివిడతగా కోటి రూపాయలు మంజూరయ్యాయని ప్రకటించినా ఏ నిర్మాణ పనులు నేటికీ మొదలు కాలేదన్నారు. గత మూడు దశాబ్దాలుగా పార్లమెంటు సభ్యుల నుండి శాసనసభ్యుల వరకు పర్యాటక కేంద్రం గురించి చేసిన వాగ్దానాలు మిథ్యగా మిగిలి పోయాయన్నారు. కూటమి ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై శ్రద్ధ చూపుతోందని కాకర్ల సురేష్ ఉదయగిరి దుర్గం గుర్తింపుకోసం చేస్తున్న కృషి ఫలించాలని మూర్తీ, ఖాజా ఆశాభావం వ్యక్త పరిచారు.




మాట్లాడుతున్న ఫోరం ప్రతినిధులు



ఉండవల్లి శ్రీదేవికి స్వాగతం పలుకుతున్న నాయకులు

## ఉండవల్లి శ్రీదేవికి స్వాగతం

**ప్రజాశక్తి-కావలి**

రాష్ట్ర మాదిగ సంక్షేమ కార్పొరేషన్ చైర్ పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవికి బుధవారం కావలి బైపాస్‌లో గౌరవరం టోల్ ప్లాజా వద్ద కావలి దళిత నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆమె నెల్లూరు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఆమె విచ్చేశారు. ఆమెకు జిల్లా సాంఘిక సంక్షేమ కోపరేటివ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి శ్రీనివాసులు, టిడిపి పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు కాకి ప్రసాదరావు, నాయకులు సురేంద్ర, ఎం.ఆర్.పి.ఎస్., ఎంఇఎఫ్ నాయకులు పాల్గొన్నారు. టోల్ ప్లాజా వద్దనుండి కార్ ర్యాలీగా 11 గంటలకు నెల్లూరులోని పినాకిని గెస్ట్‌హౌస్ పక్కన ఉన్న జిల్లా సాంఘిక సంక్షేమ కోపరేటివ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయానికి వెళ్లారు.

## ఏపిలిగుంటలో 'సుపరిపాలన తొలి అడుగు'

**ప్రజాశక్తి మర్రిపాడు**

మండలంలోని ఏపిలిగుంట బూత్ 18లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశానుసారం జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ గాలిబోయిన లక్ష్మి నరసయ్య, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, యూనిట్ ఇన్‌ఛార్జి చింతగుంట అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పోస్టర్‌ను అందజేసి పథకాల గురించి వివరించారు. మొదటి విడత తల్లికి వందనం నగదను ఖాతాలలో జమచేయగా రాని వారికిరెండవ విడత తల్లికి వందనం త్వరలో ప్రభుత్వం తల్లుల ఖాతాలోనగదు జమ చేయనున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ పథకాలను జూలై నెలలోనే అమలు చేయనున్నట్లు వారు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేయబోతున్న పథకాలను వివరించారు. టిడిపి సభ్యత్వం తీసుకున్న సభ్యులకు ఏదైనా ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.5లక్షలు అందజేసి వారి కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాఘవ రెడ్డి, మురళిరెడ్డి, వెంకిరెడ్డి, వేణు, ఓబుల్ రెడ్డి, నారాయణరెడ్డి, పరంధామయ్య పాల్గొన్నారు.



కరపత్రాలు అందజేస్తున్న టిడిపి నాయకులు

## ఎరువుల కొరత నివారించాలి

**ప్రజాశక్తి-అనంతసాగరం**

మండలంలో ఎరువుల కొరత నివారించి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. బుధవారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగళ పుల్లయ్య పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో రెండవ కారు వరి సాగులో దాదాపు పది వేల ఎకరాలు రైతులు సాగుచేస్తున్నారని, వారికి ఎరువులు పంపిణీ చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమయిందని, రాత్రులు వస్తున్న లారీల ఎరువులు ఉదయానికి ఎలా అయిపోతున్నాయని, రోజుకు ఎన్ని లారీల ఎరువులు వస్తున్నాయి ఎంతం మంది రైతులకు ఇస్తున్నారని, రోజు వారి ఎరువుల రికార్డును వ్యవసాయ అధికారులు బయటపెట్టాలన్నారు. ప్రభుత్వం రైతులకు సరిపడినంత ఎరువులు ఇవ్వకుండా ఉంటే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా, సిపిఎం సీనియర్ నాయకులు గంటా లక్ష్మీపతి, సిపిఎం మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు, వేము పెంచలయ్య, గాడి సుధాకర్, ఉప్పలపాడు మస్తాన్, జక్రయ్య, పెంచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.






మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

# సచివాలయ సిబ్బందికి శిక్షణ

**ప్రజాశక్తి-అనంతసాగరం**

పంచాయతీ పురోగతి సూచికలపై మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులకు, ఎఎన్‌ఎంలకు బుధవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అధ్యక్షురాలు పి.సంపూర్ణమ్మ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి నిధులను సద్వినియోగం చేసి మౌలిక సదుపాయాలు సమకూరే విధంగా అందరూ సహకరించాలని కోరారు. ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ పంచాయతీ పురోగతి సూచికలు సక్రమంగా రూపొందించడానికి అందరూ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. గడచిన 2023- 24 సంవత్సరానికి సంబంధించి గ్రామ అభివృద్ధి ప్రణాళికల ద్వారా నిధులను వినియోగించి సాధించిన అభివృద్ధిని, గ్రామాలలో వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఈ పురోగతి సూచికలలో నమోదు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన గ్రామాలుగా రూపొందించుకోవడం, ఆరోగ్యకరమైన గ్రామాలుగా ఉండే విధంగా ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రభుత్వ అధికారుల ద్వారా తగుచర్యలు చేపట్టడం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం, మౌలిక వసతులు మెరుగుపరచడం, బడి బయటి పిల్లలను బడిలో చేర్పించడం, మహిళా సాధికారత మరియు సామాజిక న్యాయాన్ని సాధించడం మొదలైన 9 థీమ్స్‌ను సమన్వయ పరుచుకుంటూ పురోగతి సూచికలను రూపొందించుకొని గ్రామపంచాయతీలు ఉత్తమ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దుకుంటూ ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రగతి సాధించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు తిరుపతయ్య, నరసింహులు, డిజిటల్ అసిస్టెంట్ సతీష్ పంచాయతీ పురోగతి సూచికలపై శిక్షణ నిర్వహించారు. గతంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలను సరళీకరణ చేసి మండల స్థాయి అధికారులు కలసి ఈ పురోగతి సూచికలను ప్రతి పంచాయతీకి రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.

# పంచాయతీ పురోగతి సూచికలపై శిక్షణ

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

ఆత్మకూరు మండలంలోని పంచాయతీ పురోగతి సూచికలపై మండల స్థాయి అధికారులకు, సచివాలయం సిబ్బందికి ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం ఎంపిడిఒ పి.రఫీఖాన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచికపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మిక సమ్మె విజయవంతం


కావలిలో..

**ప్రజాశక్తి-కావలి :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా బుధవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ఏరియా ఆసుపత్రి కూడలి నుండి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ కార్మిక సంఘాల నాయకులు సిఐటియు తరపున ఎస్.కె. రెహనా బేగం, పసుపులేటి పెంచలయ్య, ఎఐటియుసి నాయకులు దామా అంకయ్య ఐఎఫ్టియు తరపున కే లక్ష్మారెడ్డి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొస్తున్నదన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరించి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు రావడం జరిగిందన్నారు. దానివల్ల కార్మికులకు పని భద్రత లేకుండా పోతుందని, అంతేకాకుండా కార్మికులు ప్రశ్నించి పోరాడే హక్కు కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి, కార్మికుల కుటుంబాలను వీధుల పాలు చేస్తూ, ఆధాని,అంబానీ లాంటి పారిశ్రామిక వ్యక్తులకు లాభాలు చేకూర్చి పెడుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు పారిశ్రామిక వేత్తలకు దోచి పెట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఈ సమ్మెలో ఎక్కువమంది పాల్గొన్నారని, ఇప్పటికైనా ఈ నిరసన ర్యాలీలను, కార్మికుల ఆవేదనను, పరిగణలోకి తీసుకుని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, ఎస్.వెంకయ్య, ఎఐటియుసి నాయకులు కే.నాగరాజు, మల్లె అంకయ్య, వై.ఆదినారాయణ, చిన్ని రాజగోపాల్, దర్గాబాబు, ఎఐఫ్టియు (న్యూ) నాయకులు ఎల్.శ్యామలమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తురక.శీనయ్య, బి.మహేష్, బాబు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జయంతి కుమారి, రుక్మిణి, జ్యోతి లక్ష్మి, కె.సుభాషిణి, ఆశా వర్కర్స్ నాయకురాలు వసుంధరా దేవి, స్కూల్ స్వీపర్స్ నాయకులు ఆలూరి ఆదిలక్ష్మి, కార్మికుల నాయకులు, కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


ఇందుకూరుపేటలో..

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట :** లేబర్ కోడ్స్ రద్దు కార్మిక చట్టాల పునరుద్ధరణ కోసం సిఐటియు ఆధ్వర్యంలో మండలంలో సమ్మెను సంపూర్ణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, పాఠశాలల వద్ద కార్మిక సంఘాల నాయకులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులకు వారి హక్కులను గూర్చి వివరించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి మండల కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు గౌరవ అధ్యక్షులు ఎస్కె చాన్ భాషా మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, ఆటో యూనియన్ సభ్యులు దయాసాగర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


ఉదయగిరిలో..

**ప్రజాశక్తి-ఉదయగిరి :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల అసంఘటిత కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం పుచ్చలపల్లి సుందరయ్య భవనం నుండి బస్టాండ్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్ రామ్మోహనకు సమ్మె డిమాండ్‌ల వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు ప్రమీల, ఆశ అధ్యక్ష కార్యదర్శులు అనిత మహబూబ్ జానీ, విఆర్ఎ సంఘ అధ్యక్షులు దుర్గయ్య అని సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


అనంతసాగరంలో..

**ప్రజాశక్తి-అనంతసాగరం :** నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా అనంతసాగరం బద్వేల్ టర్నింగ్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ చేసి రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, రైతు సంఘం మండల నాయకులు డాక్టర్ సుబ్బారాయుడు, ఉప్పలపాడు మస్తాన్, జన విజ్ఞాన వేదిక నాయకులు వేము పెంచలయ్య, జక్రయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు నాగమణి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మీరా మొహిద్దీన్, సంధాని, వెంకటేష్, రసూల్, అబ్దుల్ ఖాదర్, నరసింహులు, రఘు రామయ్య, అంగన్‌వాడీ వర్కర్స్, ఆశా వర్కర్స్, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో..

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :** కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ పేర్కొన్నారు. కొత్త కార్మిక చట్టాలు ప్రయివేటీకరనకు వ్యతిరేకంగా నిరసనలు, బ్యాంకులు, పోస్ట్, బీమా, రవాణా పరిశ్రమ మైనింగ్ రంగాలపై ప్రభావం పడే అవకాశం ఉందని జీవి శివ ప్రసాద్ అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు కొత్త కార్మిక చట్టాలకు ప్రయివేటీకరణ వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, మున్సిపల్ కార్మికులు, ఎల్ఐసి, ఆర్‌టిసి తదితర ఉద్యోగస్తులు భారీ ర్యాలీలో పాల్గొని నిర్వహించారు. సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు కొండ మూరి హాజరత్తయ్య, ఆత్మకూరు నాగయ్యలు మాట్లా డారు. సిఐటియు ఉపాధ్యక్షులు డేవిడ్ రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, వాగాల శ్రీహరి, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి పి.రాధమ్మ, ఎల్ఐసి యూనియన్ నాయకులు రమేష్, రమణమ్మ, సునీత, షేక్ హమీద్, ఆశా యూనియన్ కార్యదర్శి పద్మ, అనిత, యుఇ ఇయు నాయకులు షేక్ మస్తాన్, మోహన్ రెడ్డి, కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ యూనియన్ నాయకులు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి నాగేంద్ర, గురవయ్య, ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు షేక్ మహమ్మద్ అలీ, నరసింహులు, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు గుల్జారి బేగం, కొండ లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.


జలదంకిలో..

**ప్రజాశక్తి-జలదంకి :** దేశావ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం జలదంకి గ్రామంలో సిఐటియు ఆఫీసు నుండి కార్మికులు ప్రదర్శనగా బయల్దేరి ఆర్‌టిసి బస్టాండ్ చేరుకొని, అక్కడి నుంచి తహశీల్దారు ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు మెమోరాండం ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సుకన్య, తిరుపతమ్మ, సుజాత, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు టి.మాల్యాద్రి, ఆర్.మాల్యాద్రి, గడ్డం. మాల్యాద్రి, అడపాల. సురేష్, అంథోని బాబు, విజయమ్మ, బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.


అల్లూరులో..

**ప్రజాశక్తి-అల్లూరు** మండల పరిధిలోని ఇండియా కమిటీ పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మికులకు, కర్షకులకు హానికలిగించే కార్మిక చట్టాలను కాలరాస్తూ ముందుకు తీసుకొస్తున్న లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని, స్కీమ్ వర్కర్స్ కు రూ.26వేలు వేతనం ఇవ్వాలని, రవాణా రంగానికి హానికరంమైన జిఒనెంబర్ 21ను రద్దుచేయాలని, ఆప్కాస్ రద్దు చేయాలని మండలంలోని అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. సీఐటీయూ ఆఫీస్ నుండి బస్టాండ్ సెంటర్ మీదగా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు కంచుపాటి.విజయలక్ష్మి, మండల కోశాధికారి షైక్ రషీద్, మాలపాటి. వెంకయ్య, అంగన్‌వాడీ మండల కార్యదర్శి. వెంకటరణమ్మ, సౌజన్య, కెవి రవణమ్మ, సుభాషిణి, ప్యారీజన్, రాధ, కార్యకర్తలు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కె.సుగుణమ్మ, విజయమ్మ, రాధ, మనోజ, రమ, మైథిలి, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.


బుచ్చిలో..

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం :** లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు అని, కార్మిక వర్గానికి నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు రాజి లేని పోరాటం చేస్తామని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున అన్నారు. సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా బుధవారం బుచ్చిరెడ్డిపాళెంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు షేక్ మునీర్ అహ్మద్, అంగన్‌వాడీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎల్వి శేషమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, రైతు సంఘం నాయకులు గండవరపు శ్రీనివాసులు, పుత్తైటి మల్లికార్జున, గరికపాటి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంబి రమణయ్య, మద్దిశెట్టి సురేష్, విస్సా మునిస్వామి, ప్రజాసంఘాల నాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు, సిఐటియు నాయకులు రాదయ్య, మాల్యాద్రి, షేక్ జానీబాషా, షేక్ ఖాదర్బాషా, దత్త శ్రీ కోటయ్య, పడవల సుబ్రమణ్యం, ఆటో, హామాలి, అంగన్‌వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఉలవపాడులో..

**ప్రజాశక్తి-ఉలవపాడు :** కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో ఉలవపాడు మండల కేంద్రంలో విజయవంతం అయింది. ఈ సమ్మె కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశా, ఆటో, మధ్యాహ్న భోజన కార్మికులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల నాయకురాలు సిహెచ్ ఇందిరావతి అధ్యక్షత వహించింది. సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని పాల్గొని సమ్మె ఉదేశాన్ని వివరించారు. కార్యక్రమంలో పిటిపి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, కార్యదర్శులు సవరం శ్రీనివాసులు, గంజి శ్రీనివాసులు, కోశాధికారి చిలకా శ్రీనివాసులు, ఆఫీస్ లబేరర్లు పాల్గొన్నారు. అంగన్‌వాడీ రంగం నుండి సిహెచ్ పద్మజ, ప్రసన్న, ఎం పద్మావతి, ఎస్ గీత, ఆశా రంగం నుండి ఎం జయ, డి కోటేశ్వరి, ఆటోరంగం నుండి ఎస్.డి జహీర్, మధ్యాహ్న భోజనం నుండి యశోద, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కత్తి సుజాత, దువ్వూరి జాన్ తదితరులు పాల్గొన్నారు.


ఎఎస్‌పేటలో..

**ప్రజాశక్తి-ఎఎస్‌పేట :** ఎఎస్‌పేట గ్రామపంచాయతీలో సిఐటియు నాయకులు గయాజ్ ఆధ్వర్యంలో బుధవారం సమ్మె నిర్వహించారు. అంగన్‌వాడీ మండల యూనియన్ లీడర్ రూతమ్మ, కౌలు రైతు సంఘం నాయకులు లక్ష్మీపతి, మండల సిపిఎం కార్యదర్శి నిస్సార్ అహ్మద్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆయా శాఖల యూనియన్ నాయకులు, రైతు సంఘం మండల నాయకులు దిలియాజ్, సిపిఎం నాయకులు అస్లాం, తదితరులు పాల్గొన్నారు.


కోవూరులో..

**ప్రజాశక్తి-కోవూరు :** కోవూరు మండల కేంద్రంలోని బజార్ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు బుధవారం రైతులు, భవన నిర్మాణ కార్మికులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్ మామిళ్లపల్లి మోహన్ రావు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయ కార్మికు లకు ఎక్కువ పని దినాలు కల్పించడం, లౌకిక విలువల ను కాపాడటం సహా మొత్తం 17 డిమాండ్ల సాధనకై ఈ సమ్మె చేపట్టినట్టు తెలిపారు. శేషయ్య, బుజ్జయ్య, ఎస్కె బాబు, చాన్‌బాషా, విజయకుమార్, సుజాతమ్మ, హరి, పెద్దబ్బయ్య, అఫ్రోజ్, సుబ్బారావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-విడవలూరు :** మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంకమ్మ గుడి సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు రైతులు, భవన నిర్మాణ కార్మికులు,ఆశ ,అంగన్ వాడి కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు తుళ్లూరు గోపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో మండలం లోని సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బిట్రగుంటలో..

**ప్రజాశక్తి-బిట్రగుంట :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య అన్నారు. బుధవారం కప్పరాళ్ల తిప్ప నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ భరత్, ఎంపిడిఒ వై.సుబ్రహ్మణ్యంకు వినతిపత్రం సమర్పించిన అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చర్ల నరహరి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి ఎన్ రామయ్య, కడనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు, సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్ కే అన్వర్ భాష, భవన నిర్మాణ కార్మిక అధ్యక్షుడు సీనయ్య, భవన నిర్మాణ కార్యదర్శి బాదుల్లా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


దగదర్తిలో..

**ప్రజాశక్తి-దగదర్తి :** పనికి తగ్గ వేతనం ఇవ్వాలంటూ అ అంగన్‌వాడీ జిల్లా నాయకులు శేషమ్మ అన్నారు. జక్కా వెంకయ్య విజ్ఞానం కేంద్రం నుంచి ర్యాలీగా వచ్చి స్థానికత కార్యాలయంలోని తహశీల్దార్‌కు వింత పత్రం అందజేశారు. కార్యక్రమంలో గోపసాని రమేష్, మంద మహేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసరాలు అందజేత

**ప్రజాశక్తి-సంగం**

మండలంలోని గాంధీజన సంఘం ఎస్‌టి కాలనీలో ఇండ్ల లక్ష్మమ్మ, నెల్లూరు విజయలక్ష్మి ఈ రెండు నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడే నిత్య అవసరకులు జనసేన పార్టీ తరఫున అందజేశారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మరెన్నో కార్యక్రమాలు చేపడతామని తెలియజేశామన్నారు. కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు చల్లా రవిచంద్ర, సంఘం మండల చిరంజీవి యువత అధ్యక్షులు అత్తిపాటి కృష్ణమోహన్, సంగం మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు షేక్ అహ్మద్ భాషా, గాంధీ జన సంఘం జనసేన నాయకులు భానుచంద్ర, వినయ్, శ్రీను, ప్రదీప్, వెంకటేష్, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి అధికారులకు శిక్షణ

**ప్రజాశక్తి-ఎఎస్‌పేట** : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచికలపై మండల స్థాయి అధికారులకు, సచివాలయం సిబ్బందికి ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం ఇచ్చినట్లు ఎంపిడిఒ ప్రసన్నకుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి బోయళ్ల పద్మజా రెడ్డి హాజరై పంచాయతీలో జరుగుతున్న వివిధ శాఖలకు సంబంధించిన పురోగతిపై సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## మండల పురోగతి 2.0పై శిక్షణ

**ప్రజాశక్తి-ఉదయగిరి** : మండలంలోని పంచాయతీ పురోగతి సూచిక 2.0 వర్షన్‌పై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఇఒపిఆర్‌డి కరిముల్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక స్త్రీ శక్తి భవనంలో జరుగుతున్న సమావేశంలో ఇఒ కరిముల్లా ఎంపిడిఒ అప్పాజీ పాల్గొని మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ పంచాయతీ నిధులు వినియోగం, రాబడి, అభివృద్ధి, ప్రణాళికలకు తీసుకోవాల్సిన సూచనలు సలహాలపై శిక్షణ తరగతులు కార్యదర్శులకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిఎలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి బిట్రగుంట** : బోగోలులోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ వై.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బుధవారం పంచాయితీ పురోగతి సూచిక వెర్షన్ 2.0ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ వై సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పంచాయితీ పురోగతి సూచిక వెర్షన్ 2.0 ద్వారా పంచాయితీల్లో సేవలను మెరుగుపరిచి ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్థిక సంవత్సరానికి గాను పంచాయతీ నిధుల వినియోగం, రాబడి, అభివృద్ధి, ప్రణాళికలు తీసుకోవలసిన సూచనలు సలహాలపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతులపై వైసిపి విద్వేషం

**ప్రజాశక్తి-వింజమూరు**



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్

రాష్ట్రవ్యాప్తంగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులకు పెరుగుతున్న ఆదరణ చూడలేకనే పనిగట్టుకుని వైసిపి నాయకత్వం పక్కా ప్రణాళికతో విష సంస్కృతికి నెల్లూరు జిల్లాలో బీజం వేశారని ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని టిడిపి ప్రధాన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పాత్రికేయులు అందరితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి, కూటమి ముఖ్య నేతలతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ, మహిళలను ఎక్కడ పూజింప పడతారో అక్కడ దేవతలు ఉంటారన్నది పురాణాల ద్వారా తెలుస్తున్న నిజం అని, అయితే మాజీ ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు మహిళల కోసం ప్రత్యేక చట్టాలను తీసుకొచ్చారన్నారు. ఆస్తిలో సమాన హక్కు కల్పించారన్నారు. అదే కోవాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించడంతోపాటు, ఉద్యోగ భద్రత కల్పించారన్నారు. మహిళలపై అగౌరవంగా ఉన్నవారికి కఠిన శిక్షలు అమలు పరుస్తున్నారని తెలిపారు. టిడిపిలో మహిళలకు సముచిత స్థానం కల్పించడంతోపాటు, సోదరి భావంతో మెలగడం వారికి అండగా ఉండటం ద్వారా దేవతల ద్వారా ఆశీర్వాదాలు పొందుతున్నామన్నారు. వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నుండి కింద స్థాయి నాయకత్వం వరకు మహిళలను కించపరచడం, అగౌరపరచడం, సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడడం వారి నైజం అని తెలిపారు. మహిళలను పూజించిన చోట్ల దేవతలు ఉంటారన్నది నిజమన్నారు. అయితే మహిళలను కించపరిచిన చోట్ల భూతాలు ఉంటాయన్నారు. చట్టపరమైన చర్యలు ప్రసన్న కుమార్ రెడ్డి పై తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున మహిళ లోకం రోడ్లపైకి వచ్చి నిరసన చేస్తున్నప్పటికీ వైసిపి నేతల్లో ఎలాంటి మార్పు రావడం లేదన్నారు. ఇకపై వైసీపీ నేతలు మహిళల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. మహిళల అభ్యున్నతికి ఎల్లవేళలా పార్టీ తాము కట్టుబడి ఉన్నామని, వారు స్వయశక్తితో ఎదగడమే తమ లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, కోడూరు నాగిరెడ్డి, జూపల్లి రాజారావు జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, వసంత, పెద్దన్న పాల్గొన్నారు.



కిట్ అందజేస్తున్న దృశ్యం

## క్రీడా కిట్టు పంపిణీ

**ప్రజాశక్తి బిట్రగుంట**

బిట్రగుంటలోని ప్రభుత్వ జూనియర్స్ కళాశాలకు పరిమి సీతారామయ్య తన తల్లి పరిమి కనకదుర్గాంబ జ్ఞాపకార్థం 25 ప్లాస్టిక్ కుర్చీలు, యూనివర్సల్ పబ్లిక్ అడ్రస్సింగ్ సౌండ్ సిస్టం, వివిధ క్రీడాలకు సంబందించిన క్రీడా కిట్లు అందించారు. ఈ సందర్భంగా దాత పరిమి సీతారామయ్య మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఉల్లాసం కోసం చదువులతో పాటు క్రీడాంశాలలో కూడా రానించి స్టేట్, నేషనల్ కు ఎంపిక అవ్వాలని ఆకాక్షించారు. విద్యార్థుల చదువులకు మరింత ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. రేపు కళాశాలలో జరిగే మెగా పీటీమ్మందు తల్లిదండ్రు లు అందరూ పాల్గొవాలని ప్రిన్సిపాల్ కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు,ఇంచార్జి పీడీ సుదీష్ణ కుమార్, కోవూరుపల్లి పీహెచ్సి డాక్టర్ శ్రీ రామ కృష్ణ, కళాశాల లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలు



**ప్రజాశక్తి-వరికుంటపాడు** : వరికుంటపాడు బస్టాండ్ సెంటర్లో స్కూల్ ఆపరేషన్ సేఫ్ జోన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎస్సై ఎం.రఘునాథ్ విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ పరిధిలో పొగాకు, డ్రగ్స్ , బీడీలు, సిగరెట్లు, చుట్టలు తోపాటు ఎలాంటి పొగాకు ఉత్పత్తులను అమ్మ రాదని తెలిపారు. అందులో భాగంగా పలు దుకాణాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. నిబంధనను అతిక్రమించి ఎవరైనా పొగాకు ఉత్పత్తులను స్కూలు ఆవరణం పరిధిలో అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## 'ర్యాంకర్స్ డే మహోత్సవం'

**ప్రజాశక్తి-కావలి**

ఐ.ఎం.ఎ. (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) (జె.వి.వి.) జన విజ్ఞాన వేదిక కావలిల సంయుక్త ఆధ్వర్యంలో "ర్యాంకర్స్ డే" మహోత్సవం కావలి పట్టణంలోని రవి నర్సింగ్‌లో బుధవారం కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన 'ర్యాంకర్స్ డే' నిర్వహించారు. కార్యక్రమంలో కావలి పట్టణ ప్రభుత్వ స్కూల్లో 8వ వార్డ్ మున్సిపల్ హైస్కూల్లోని టెన్త్ క్లాస్ విద్యార్థిని సి.హెచ్. దివ్యాంజలి (589/600) మార్కులు సాధించి కావలి టౌన్ ఫస్ట్ లో రాణించగా, జి. శాంతి వర్ధన్ (584/600), ఎం. దివ్య (584/600) రెండవ స్థానంలో నిలిచారు. అదేవిధంగా కావలి టౌన్‌లోని ప్రవేట్ స్కూల్ విభాగంలో నలంద ఒలంపియాడ్ నుండి తోట. ప్రవీణ్ (593/600) టౌన్ ఫస్ట్ రాగా, భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుండి విద్యార్థులు బి.హర్షిత (592/600), వై.మహాలక్ష్మి (592/600) మార్కులతో సెకండ్ స్థానంలో నిలిచారు. అదే విధంగా హాస్టల్స్ విభాగంలో బి.సి. హాస్టల్-1(గర్ల్స్) పి లక్ష్మీ (520/600), ఏ. రాజేశ్వరి (507/600) మొదటి రెండో స్థానాలలో నిలిచారు. అదేవిధంగా ఇంటర్ విభాగంలో ఎం.పి.సి. గ్రూపులో శ్రీవశిష్ట జూనియర్ కళాశాల నుండి కె.లక్ష్మీ హరిత (991/1000) కావలి ఫస్ట్ రాగా, శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థిని ఎస్.కె.సోనియా సుల్తానా కూడా టౌన్ ఫస్ట్ స్థానంలో నిలిచారు. బై.పి.సి. గ్రూపులో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థిని పి.కృష్ణ సౌజన్య (988/1000) కావలి టౌన్ ఫస్ట్ రాగా, సీ.ఈ.సీ. గ్రూపులో గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థినిఎం.రాజ్యలక్ష్మి టౌన్ ఫస్ట్‌గా నిలిచారు. అదేవిధంగా పి.హెచ్.డి సాధించిన డాక్టరేట్స్ డాక్టర్ ఏ.రాజయ్య, డాక్టర్ ఎస్.కె.రిజ్వాన్, డాక్టర్ బి. అశోక్ కుమార్, డాక్టర్ జి. నిర్మల్ చక్రవర్తులను, నీట్ ఆల్ ఇండియా ర్యాంకర్ సాధించిన వి.ఆశ్రీత ఐ.ఎం.ఎ., జె. వి. వి. ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కావలి సెక్రెటరీ డాక్టర్ గోపికృష్ణ, కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక సెక్రటరీ గాదిరెడ్డి.హరినాథ్, జనవిజ్ఞాన వేదిక ట్రెజరర్ టి.సుబ్బరామశర్మ, డాక్టర్ పద్మజ, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శివ ప్రసాద్, డాక్టర్ అల్లం శ్రీనివాసులు, జెవివి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రసన్నకుమార్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**ప్రజాశక్తి-కావలి**



కోవూరు ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డిపై వైసిపి మాజీ ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండించింది. ప్రసన్నకుమార్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని కావలి జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుదీర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నేపల్లి రుషికేశ్, వీర మహిళ కొప్పుల లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ వైసిపి మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో మహిళ ఎంఎల్‌ఎగా ప్రశాంతిరెడ్డికి ఇవ్వాల్సిన గౌరవం లేకుండా అనుచితంగా మాట్లాడటం దారుణమన్నారు. ఇది జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తున్న వైఖరి అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మరలా ఓడిపోతామనే భయంతోనే ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, రాజకీయంగా విమర్శించుకోవాలి తప్ప వ్యక్తిగత విషయాల్లోకి, ముఖ్యంగా మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని జనసేన నాయకులు హితవు పలికారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సాదు శ్రీధర్, బెల్లంకొండ మస్తాన్, బాలు, వెంకయ్య, కిషోర్, కాలేబు నాయుడు, వీర మహిళలు ప్రసన్న, యామిని, జయలక్ష్మి, పద్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

## 13 వరకు ఫిర్యాదుల స్వీకరణ

**ప్రజాశక్తి-కావలి**

కావలి రూరల్ మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎ.డి. సి.హెచ్.నాగరాజు, మండల వ్యవసాయ అధికారి ఏ లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి అర్హుల జాబితాను ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. అర్హత ఉన్న రైతులు జాబితాను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆమె తెలిపారు. అన్నదాత సుఖీభవకు అర్హులైన రైతులు గ్రీవెన్స్ సమర్పించడానికి 13న చివరి తేదీ అన్నారు. రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో పేర్లను పరిశీలించుకొని వి.ఎ.ఎ.లకు తెలపాలన్నారు. అన్నదాత సుఖీభవ జాబితాలో పేర్లు నమోదు కానీ రైతులు వారి పేర్లు నమోదు చేసుకోవచ్చున్నారు. 13వ తేదీ వరకు మాత్రమే ఈ అవకాశం ఉందన్నారు. ఈ సమాచారం రైతులకు మరింత చేరేలా సిబ్బంది ముమ్మర ప్రచారం చేయాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్. వ్యవసాయ అధికారి గీతా కుమారి, హార్టికల్చర్ అధికారి ఎం.సుధామయి, వి.ఎ.ఎ. బలరాం పాల్గొన్నారు.

## రెండు నెలలు వేట నిషేధం

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం**



రెండు నెలలపాటు చేపల వేట నిషేదిస్తూ ప్రభుత్వం మత్స్య శాఖ ఆదేశాలు జారీ చేసిందని ఎఫ్డిఓ పొట్టెయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కనిగిరి రిజర్వాయర్ పరిధిలో మత్స్య సంపద వద్ధిలో భాగంగా రెండు నెలలు చేపల వేట నిషేధించామన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వేటకు వెళితే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అలాగే సంఘం మండలం గాంధీ జన సహకార సంఘం సభ్యులు,కనిగిరి రిజర్వాయర్ సమీపంలోని చుట్టుపక్కల వారు ప్రభుత్వానికి చెల్లించే లీజును చెల్లించాలని ఆయన ఆదేశించారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసే వారికి జగన్ మద్దతు

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం**

మహిళల పట్ల వైసీపీ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు పై జగన్ స్పందించకపోగా మద్దతు ఇవ్వడం దారుణమైన విషయమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆరోపించారు. బుచ్చిరెడ్డిపాలెం లోని 5, 12వ వార్డుల్లో సుపరిపాలనలో భాగంగా తొలి అడుగు కార్యక్రమంలో బుధవారం ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ నాయకులు మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటం సబబు కాదన్నారు.దీనిపై వైసిపి పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి స్పందించకపోవడం సరికాదన్నారు. గతంలో కూడా వైసీపీ నాయకులు వారి సొంత ఛానల్ అమరావతి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయమే విధితమే అన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి కూడా వారి కుటుంబంలో మహిళల పట్ల ఏ విధంగా ఉన్నారో రాష్ట్ర ప్రజలకు తెలుసని గుర్తు చేశారు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వైసీపీ నాయకులను జగన్మోహన్ రెడ్డి కాపాడుతున్నారని ఆయన మద్దతుతోనే ఇలాంటి నీచమైన భాషను మాట్లాడారని ఆమె ఆవేదన చెందారు. కోవూరు నియోజకవర్గం లో ఇక వైకాపా పని పూర్తిగా ఖాళీ అవడం వల్ల జీర్ణించుకోలేని మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింద న్నారు. ఇటీవల జరిగిన సంఘటనలు నియోజకవర్గ మరియు జిల్లా మహిళలు తన వెంట ఉండటం చాలా సంతోషంగా ఉందని తన ప్రతి కన్నీటి బొట్టుకి వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని కోరారు. రాష్ట్రం అభివద్ధి వైపు సంక్షేమ వైపు పరుగులు తీస్తుందని దీనికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, నాయకులు మురళి, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, ప్రభాకర్ కౌన్సిలర్లు చీర్ల ప్రసాద్ ,లక్ష్మీకాంతమ్మ, లలిత, పాల్గొన్నారు



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంఎల్ఎ



సెలెక్టు అయిన క్రీడాకారులు

## కలిగిరి హైస్కూల్లో మోడరన్ పెంటలిన్ సెలక్షన్లు

**ప్రజాశక్తి-కలిగిరి**

మోడరన్ పెంటలిన్ ఇన్ సెలక్షన్లు కలిగిరి హైస్కూల్లో విజయవంతంగా జరిగాయి. ఈ సెలక్షన్లలో జిల్లా నలుమూలల నుంచి 70 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హై స్కూల్ హెచ్ఎం వెంకట్ లక్ష్మి పాల్గొన్నారు. ఇక్కడ గెలుపొందిన విద్యార్థులు జూలై 12, 13 తేదీలలో జరుగు రాష్ట్రస్థాయి మోడరన్ పెంటలిన్ రాష్ట్రస్థాయి పోటీలలో నరసరావుపేటలో పాల్గొంటారని మోడ్రన్ పంటథలిన్ సెక్రెటరీ కె బాలాజీ తెలియజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.









## కాలువ పనులు పరిశీలన

**ప్రజాశక్తి-కోవూరు**

కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న సదరన్ వానెల్ కాలువ పనులను బుధవారం పరిశీలించారు. గత సంవత్సర కాలంగా రైతుల నిరసన కారణంగా ఆగిపోయి ఉన్న విషయం విధితమే. ఈ మేరకు పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి ఈ సదరన్ చానెల్లో బ్రిడ్జి పనులు అసంపూర్తిగా ఉన్న విషయాన్ని ఇటీవల ఎంపి దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన ఈ ప్రాంతానికి వచ్చి ఇరిగేషన్. జాతీయ రహదారి, రైల్వే శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదరన్ చానెల్ కాలువపై '8 ఎకరాల ఆయకట్టు ఉండని అయితే ఈ పనులు చేపట్టే దశలో రైల్వే బ్రిడ్జి నుంచి 67వ జాతీయ రహదారి వరకు చేపట్టే పనులు సక్రమంగా లేక ఇబ్బందిగా ఉండడంతో రైతులు పనులు ఆపివేశారన్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో బండ్ ఏర్పాటు చేసి లైనింగ్ పనులు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రస్తుతం దేవడుతున్న ఈ పనులు నెల రోజుల్లోగా పూర్తి కావాలని సంబంధిత కాంట్రాక్టర్కు సూచించారు. ప్రస్తుతం తాత్కాలికంగా ఈ పనులు చేపట్టడం జరుగుతుందని, అనంతరం ప్రత్యేకంగా ఈ ప్రాంతంలో ఒక గోడ ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

అదేవిధంగా ప్రస్తుతం ఆగి ఉన్న ఈ మినీ జాతీయ రహదారి పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జొన్నవాడ ఉత్సవ కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, ఇరిగేషన్ డీఈ పెంచలయ్య, ఏఈ శ్రీనివాసులు, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పార్టీ నేతలు జెట్టి మదన్రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, జి. వెంకయ్య, డి. శ్రీనివాసులు: నాయుడు, విన్నకోట రాధాకష్ణ, బాల రవి, శ్రీనివాసులు, రమేష్ యాదవ్,, తదితరులు ఉన్నారు.

# కరేడు రైతుల ఉద్యమానికి అండగా నిలవాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపు

**ప్రజాశక్తి-కందుకూరు :** ఉలవపాడు మండలం, కరేడులో ఇండోసోల్ ప్రాజెక్టు యజ మానులు చేస్తున్న బలవంతపు భూసేకరణకు వ్యతిరే కంగా జరిగే ఉద్యమంలో సిపిఎం శ్రేణులు పత్యక్షంగా పాల్గొని రైతులకు, వ్యవ సాయ కూలీలకు, మత్స్యకారులకు,కరేడు ప్రజలకు అండగా నిలవాలని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కందుకూరు యుటిఎఎఫ్ కార్యాలయంలో జరిగిన సిపిఎం కందుకూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇండోసోల్ యజమానులు, రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని కరేడు గ్రామ ప్రజలలో వాడవాడ తిరిగి ఆ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి వారి ఉద్యమాన్ని బలప రచాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం. రమేష్ మాట్లాడుతూ ఉద్యమంలో జరుగుతున్న మార్పులను నిశిత పరిశీలన చేయాలని, ఉద్యమాన్ని ఉధృతం చేయాల న్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కే అజయ్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం కరేడు ప్రజల వెంటే ఉండాలన్నారు. ఇంకా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి, సిపిఎం కందుకూరు డివిజన్ ఉద్యమ నిర్మాత,జిల్లా సీనియర్ నాయకులు ముప్ప రాజు కోటయ్య మాట్లాడారు. గుడ్లూరు ఉలవపాడు కందుకూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శులు జీ.వి, జీవీబీ కుమార్, ఎస్. ఏ. గౌస్ భాష పాల్గొని మాట్లాడారు.సిపిఎం నాయకులు మాదాల రమణయ్య, దువ్వూరి జాన్, పొందూరి కొండమ్మ,పొన్నం రామ లక్ష్మమ్మ, కత్తి సుజాత, ఎం లలితమ్మ, దాసరి రామమూర్తి, ఎస్. కే మున్వర్ సుల్తానా, టి వెంకట్రావు, ఎస్ కే మల్లిక, ఎం పద్మ, షేక్ అస్మా అనురాధ, పొట్లూరి రవి, ఎస్. డి గౌస్ బాషా, కొమరగిరి వెంకటేశ్వర్లు, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున,డి. యం రాయుడు, ఎస్ విజయమ్మ ఉన్నారు.



మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

## వెల్ఫేర్ సెక్రటరీ నిరవధిక దీక్ష

**ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్**

కావలి శాంతినగర్ సచివాలయంలో వెల్ఫేర్ సెక్రటరీగా పని చేస్తున్న భాస్కర్ నెల్లూరు కార్పొరేషన్ ఎదుట బుధవారం నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఇటీవల జరిగిన వార్డు సచివాలయ కార్యదర్శుల రేషనలైజేషన్ లో భాగంగా జరిగిన బదిలీలలో తనకు అన్యాయం జరిగిందని బాధితుడు పేర్కొన్నారు. జీవో కు వ్యతిరేకంగా అనైతిక పద్ధతుల్లో తనను సూళ్లూరుపేటకు బదిలీ చేశారని పేర్కొన్నారు. కావలి కమిషనర్ శ్రావణ్ కుమార్ అవినీతిపై తాను ఫిర్యాదు చేసి నందుకే తనను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

## విద్యా సామగ్రి అందజేయాలి

**ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్**

విద్యార్థులకు అకమిక్ ఇయర్‌కు సంబంధించి ప్రభుత్వం అందజేస్తున్న విద్యా సామాగ్రిని సకాలంలో అందించాలని వి ఆర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ కి నెల్లూరు నగర కమిషనర్ నందన్ సూచించారు. ఇటీవల ప్రారంభించిన వి ఆర్ మున్సిపల్ పాఠశాల నిర్వహణ తీరును నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ బుధవారం పరిశీలించారు.

# బలవంతపు భూసేకరణ నిలిపివేయాలి : వైసిపి

**ప్రజాశక్తి-కందుకూరు :** కరేడులో బల వంతపు భూసేకరణ నిలిపివేయాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. కందుకూరు ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో జరిగిన బాబు ష్యూరిటీ -మోసం గ్యారంటీ కార్యక్రమానికి వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ జగన్ అంటే ఒక నమ్మకం అని ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా పరిపాలన సాగించిన ఏకైక ముఖ్యమంత్రి అని అన్నారు. చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం చేస్తున అరాచక పరిపాలన ఎంతో కాలం సాగదన్నారు. బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం కూటమి ప్రభుత్వ పాలనలో మద్యం బెల్ట్ షాపులు ,కల్తీ మందుల తయారీకి కేంద్రంగా మారిందని, రేషన్ మాఫియా, ఇసుక దందాకు అడ్డాగా మారిందని విమర్శించారు. కరేడు రైతులను వారి అభిప్రాయాలను గౌరవిం చకుండా బలవంతంగా భూములు సేకరణ చేయడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు జంకె వెంకటరెడ్డి

## పారిశుధ్య పనుల పర్యవేక్షణ

**ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :**బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ నాల్గవ రోజు స్వర్ణాల చెరువు తీరం వెంబడి ఘాట్ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ వై.ఓ నందన్ బుధవారం పర్యవేక్షించారు. ఘాట్ ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉంచి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది 24 గంటల పాటు శ్రమిస్తున్నారని కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు.



# దళితుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## ఉండవల్లి శ్రీదేవి

**ప్రజాశక్తి-నెల్లూరు :**మాదిగల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకోసం రాష్ట్ర బడ్జెట్లో రూ. 40 వేల కోట్లు కేటాయించడం జరిగిందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ .ఉండవల్లి శ్రీదేవి అన్నారు. బుధవారం స్థానిక రహదారులు భవనాల అతిథి గృహంలో ఆమె విలేకర్లతో మాట్లడారు. మాదిగల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 51 కోట్లు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో 89 షాపింగ్ గాను 55 షాపింగ్ కాంప్లెక్స్ లు పని చేస్తున్నాయన్నారు. మిగతా 27 షాపింగ్ కాంప్లెక్స్ ల అభివద్ధికి నిధులు మంజూరు చేసినట్లుత ఎలిపారు. దళితులను అన్ని రకాల ఆదు కోవడంలో భాగంగా డ్రైవర్లను కారు ఓనర్లుగా చేసే విధంగా ఇన్నోవా కార్లు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో గతంలో మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ఇన్చార్జి అధికారి శ్రీనివాసరావు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి

## డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం

**ప్రజాశక్తి-నెల్లూరు**

జిల్లాలో స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు గ్రూపుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని డిఆర్డిఏ సమావేశ మందిరంలో వార్షిక రుణ , జీవనోపాధి కార్యాచరణ ప్రణాళికపై కలెక్టర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల డేటాను పక్కాగా డిజిటలైజేషన్ చేయాలన్నారు. డిఆర్డిఎ పీడీ నాగరాజకుమారి, ఎల్‌డిఎం మణిశేఖర్, నాబార్డు డిడిఎం బాబు, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి వివిధ శాఖల అధికారులు ఉన్నారు.